


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com



శుక్రవారం 06- డిసెంబర్- 2024









POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




www.cinemaabazar.com

# సినిమా బజార్

Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 06- డిసెంబర్- 2024


## త్రిప్తీ డిమ్రి స్టైల్‌తో దివా లుక్



## బ్యాంకాక్ షూట్‌లో ఓజీ



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. సుజీత్ దర్శకుడు. చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. నేటి నుంచి బ్యాంకాక్‌లో కీలక షెడ్యూల్‌ను మొదలుపెడుతున్నారు. ఇందులో కథానాయిక ప్రియాంక మోహన్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొనగా ముఖ్య ఘట్టాలను తెరకెక్కించబోతున్నారని తెలిసింది.దీని తర్వాత జనవరి మొదటివారం లో మొదలుపెట్టే చివరి షెడ్యూల్‌లో పవన్‌కల్యాణ్ జాయిన్ అవుతారని, పదిరోజుల పాటు జరిగే ఈ షూట్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తారని సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.

## నైజాం కింగ్‌గా పుష్పగాడి తాండవం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లేటెస్ట్ సెన్సేషన్ 'పుష్ప-2' బాక్సాఫీస్ దగ్గర తాండవం చేస్తోంది. ఈ సినిమాతో అల్లు అర్జున్ బాక్సాఫీస్ రికార్డులకు ఎసరు పెట్టాడు. ఇప్పటికే పలు కొత్త రికార్డులు ఈ సినిమా తన పేరు నమోదు చేసుకుంటోంది.

తాజాగా నైజాం ఏరియాలో 'పుష్ప-2' నెవర్ బిఫోర్ రికార్డును క్రియేట్ చేయబోతున్నట్లు సినీ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ విధ్వంసం చూసి వారు ఈ అంచనాలు వేస్తున్నారు. పుష్ప-2 మూవీ తొలి రోజు నైజాం ఏరియాలో ఏకంగా రూ.30 కోట్ల మేర షేర్ వసూళ్లు రాబట్టవచ్చు అని వారు చెబుతున్నారు. బాక్సాఫీస్ ట్రేడ్ వర్గాల రిపోర్ట్ చూస్తే ఇది స్పష్టమవుతుంది.. దీంతో నైజాంలో ఇప్పటివరకు ఆర్ ఆర్ ఆర్ పేరిట ఉన్న హయ్యెస్ట్ డే 1 ఓపెనింగ్ రికార్డుకు పుష్ప ఎసరు పెట్టాడని చెప్పాలి. ఇక పుష్ప-2 మొత్తం వరల్డ్‌వైడ్‌లో కూడా స్టన్నింగ్ లెక్కలు నమోదు చేస్తాడని.. ఈ దూకుడు మరింత ముందుకు వెళ్లడం ఖాయమని పలువురు కామెంట్ చేస్తున్నారు. మరి పుష్ప-2 ఎలాంటి కొత్త రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

## బ్లాక్ బస్టర్ డైరెక్టర్ల చేతుల మీదుగా దీపక్ సరోజ్ కొత్త చిత్రం ప్రారంభం



దీపక్ సరోజ్, దీక్షిక, అనైరా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. శ్రీ లక్ష్మీ నరసింహా ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై తన్నీరు హరిబాబు నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు వేణు ఊడుగుల క్లాప్‌నిచ్చారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ..వినూత్న ప్రేమకథగా తెరకెక్కించబోతున్నామని, నేటి యువతరం కనెక్ట్ అయ్యే అన్ని అంశాలుంటాయని తెలిపారు. నిర్మాతగా తనకిది తొలి చిత్రమని, జనవరిలో షూటింగ్ మొదలుపెట్టి ఏప్రిల్‌లో కంప్లీట్ చేస్తామని తన్నీరు హరిబాబు పేర్కొన్నారు. రఘుబాబు, హైపర్ ఆది, సత్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సురేష్ రగుతు, సంగీతం: అనూప్ రూబెన్స్, రచన-దర్శకత్వం: హరీష్ గదగాని.





## తొమ్మిదేండ్ల తర్వాత..

దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఎస్.జె.సూర్య, త్వరలో 'కిల్లర్' కథతో మెగా ఫోన్ పట్టనున్నారు. తాను దర్శకత్వం చేయబోయే సినిమా తన శైలికి భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం శంకర్ 'గేమ్ చేంజర్' షూటింగ్ తర్వాత కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన చేస్తానని తెలిపారు. ఇతర దర్శకుల శైలిని అధ్యయనం చేసి, కొత్త దృక్పథంతో సినిమా చేయాలని భావిస్తున్నారు.



www.cinemaabazar.com
# సినిమా-బజార్
Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 06- డిసెంబర్- 2024




